www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
20.06.2024
సంపుటి:2 సంచిక:246

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## ఈనెల 21వ క్యాబినెట్ సమావేశం

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ఈనెల 21వ తేదీన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరగనుంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా రుణమాఫీ, రైతుభరోసా విధి విధానాలపై చర్చించే అవకాశం ఉంది. పంద్రాగస్టోగా రైతు పంట రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, ప్రధానంగా ఇదే అంశంపై క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రుణమాఫీకి సుమారు రూ.30వేల కోట్లు, రైతుభరోసాకు మరో రూ.7వేల కోట్లు అవసరమవడంతో, నిధుల సేకరణ ఎలా అనే అంశంపైనా కేబినెట్లో చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ రూపకల్పన, పంటల బీమాపైనా మంత్రుల బృందం చర్చించనున్నట్లు తెలిసింది.

# బ్యాంకర్లు మానవతా దృక్పథంలో ఉండాలి

- దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ
- శాంతిభద్రతలకే మొదటి ప్రాధాన్యం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన 41వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తమ మొదటి ప్రాధాన్యమని భట్టి విక్రమార్క వివరించారు.

**పెద్దలకు ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయమా?: మంత్రి తుమ్మల**

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి జిల్లాలో ఆయిల్ పామ్ పండిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు రుణాలు పెంచాలని తెలిపారు. దశాబ్దాలుగా రైతే రాజు అంటున్నామని, కానీ బ్యాంకు గణాంకాలు చూస్తే భయం వేస్తోందని పేర్కొన్నారు. బహుళజాతి, ఇన్‌ఫ్రా కంపెనీలకు రూ.వేల కోట్ల రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు రుణాలు ఇవ్వడానికి మాత్రం బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయన్నారు. పెద్దలకు ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయం ఉండకూడదని చెప్పారు. నిబంధనల ప్రకారమే బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు



# రాష్ట్రం సహకరిస్తే నిధులు తీసుకొస్తా

- గెలుపునకు కృషి చేసిన వేములవాడ గడ్డను మరువలేను
- రాజన్న ఆలయాన్ని రూ. 400 కోట్లతో అభివృద్ధి చేస్తా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తనకు సహకరిస్తే కేంద్రం నించి రాజన్న ఆలయానికి నిఽధులు తీసు కొస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం వేములవాడ రాజరాజేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తనను 40 వేలపైగా మెజార్టీ ఇచ్చి తన గెలుపునకు కృషి చేసిన వేములవాడ గడ్డను ఎప్పటికీ మరిచిపోనన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాజన్న ఆల యానికి రావడం దేశ వాప్తంగా చర్చ జరిగిందన్నారు. పేదల దేవుడిగా విరాజిల్లుతున్న రాజన్న ఎంతో గొప్పవాడని, రాజన్న ఆలయాన్ని రూ. 400 కోట్లతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి, రాజన్నకే శఠగోపం పెట్టిన బీఆర్ఎస్ పార్టీని కనుమరుగయ్యేలే చేసి కేసీఆర్ కుటుంబానికి రాజన్న పవరంటే ఎంటో చూపాడని అన్నారు. రాజన్న మాములు దేవుడు కాదని, మంచికి మంచి, చెడుకు చెడు, ధర్మద్రోహులు ఎవరు అనేది రాజన్నకు పూర్తిగా తెలుసునని అలాంటి వారికి గుణపాఠం ఎలా చెప్పాలో రాజన్నకు తెలుసునని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజన్న ఆలయ అభివృద్ధి చేయలేదని, ప్రసాద్ స్కీంతో తాను చేస్తానని పలుమార్లు లేఖ రాసినా చేయనివ్వలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తనకు పూర్తిగా నమ్మకం ఉందని, అప్పుడు, ఇప్పుడు ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనకు సహకరిస్తే కేంద్రం నుంచి రాజన్న ఆలయానికి నిధులు తీసుకొస్తానని, ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు చెన్నమనేని దీపవికాస్‌రావు, ఎర్రం మహేష్, రేగుల మల్లికార్జున్, గోపు బాలరాజు, బండ మల్లేశం యాదవ్, జక్కుల తిరుపతి తదితరులు ఉన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా వేములవాడకు వచ్చిన బండి సంజయ్‌కు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బీజేపీ నేత చెన్నమనేని దీప వికాస్‌రావు ఆధ్వర్యంలో రూరల్ వైస్ ఎంపీపీ జక్కుల కవితతిరుపతి ఆధ్వర్యంలో ఫాజుల్‌నగర్‌లో భారీ గజమాల వేశారు. వేములవాడ పట్టణ బీజేపీ నాయకులు ఎర్రం మహేష్, రేగుల మల్లికార్జున్, బండ మల్లేశం యాదవ్, గోపు బాలరాజులు, రేగుల సంతోష్‌బాబు శాత్రాజుపల్లిలో స్వాగతం పలికారు. రాజన్న ఆలయానికి వచ్చిన బండి సంజయ్‌కి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్, అడిషనల్ కలెక్టర్‌లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి

..మిగతా 2 లో



# రైతులకు గుడ్ న్యూస్

- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర పెంపు
- వరికి రూ. 117 అదనం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :**

కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి, జొన్న, పత్తి సహా 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర రైల్వే, సమాచార ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వరి పంటకు కనీస మద్దతు ధరను రూ.117 అదనంగా పెంచడంతో.. క్వింటాల్ ధాన్యం ధర రూ.2300కు చేరింది.

**తాజా పెంపుతో పలు పంటల మద్దతు ధరలు (క్వింటాల్) ఇలా..**

వరి (సాధారణ రకం) రూ.2,300; వరి (గ్రేడ్ఎ) రూ.2,320; జొన్న (హైబ్రిడ్) రూ.3,371, జొన్న (మాల్దండి) 3,421; సజ్జలు రూ.2,625,

..మిగతా 2 లో




# నీట్ అక్రమాలపై దేశవ్యాప్త ఆందోళన

- జూన్ 21న యోగా డే రోజున కాంగ్రెస్ పిలుపు
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వ్యవస్థీకృత అవినీతి స్పష్టంగా కనిపిస్తోంది

..మిగతా 2 లో

# ప్రొటోకాల్ రగడ

- కొండా సురేఖ వర్సెస్ సునీతా లక్ష్మా రెడ్డి
- ఎంపీడీవో ఆఫీస్ ప్రారంభోత్సవం సందర్భంగా రగడ
- కాంగ్రెస్ నేత రాజిరెడ్డితో ఓపెన్ చేయించేందుకు మంత్రి యత్నం
- అడ్డుకున్న ఎమ్మెల్యే.. తీవ్ర వివాదాస్పదం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మెదక్ జిల్లా నర్సాపూర్ కౌల్చారం మండలంలో తెలంగాణ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మధ్య ప్రోటోకాల్ వివాదం చోటు చేసుకుంది. రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పర్యటన సందర్భంగా ఈ వివాదం చోటు చేసుకుంది. నర్సాపూర్ కౌల్చారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజి రెడ్డితో ప్రారంభం చేయించాలని మంత్రి కొండా సురేఖ ప్రయత్నించారు. కానీ, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి ఉండగా ప్రోటోకాల్ పాటించలేదని ఆమె అడ్డుపడ్డారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇదే మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి అనుచరుల మధ్య బాహాబాహీకి దారితీసింది. మరోవైపు, స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన బడి బాట కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. వేదిక మీద స్థానిక ఎంపీటీసీ అరుణకు కుర్చీ వేయలేదు. కానీ ప్రోటోకాల్ లేనివారు స్టేజీ మీద ఉన్నారని ఎమ్మెల్యే సునీతా రెడ్డి అభ్యంతరం తెలిపారు. దీంతో వివాదం మొదలైంది. వేదిక పైన నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్‌ను ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యంతరక వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం తెలిపారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ గౌరీ శంకర్, జడ్పీటీసీ భర్త సంతోష్ కాంగ్రెస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా మాటా మాటా పెరిగింది. ఇరువర్గాలు ఒకరిని మరొకరు తోసుకున్నారు. పరస్పర దాడి కూడా చేసుకున్నారు. ఇంతలో అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకుని సముదాయించారు. ఈ సమయంలోనే మంత్రి, ఎమ్మెల్యే ఆదరాబాదరగా విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసేసి.. వీలైనంత త్వరగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం కొత్తగా

..మిగతా 2 లో



# ప్రజల పక్షాన గర్జిస్తాం


- ఏడు చెరువుల నీళ్లు తాగిస్తాం
- కాంగ్రెస్‌కు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వార్నింగ్


**విశాలభారతి, స్టేట్ బ్యూరో;** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన గర్జిస్తాం.. కాంగ్రెస్ నేతలకు తప్పకుండా ఏడు చెరువుల నీళ్లు తాగిస్తాం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో

..మిగతా 2 లో

# డిసెంబర్ లోపే ఎన్ హెచ్ 65 పూర్తి

**నల్లగొండ బైపాస్ పై గడ్కరీతో చర్చించా : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**





**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

డిసెంబరులోపే హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 65) విస్తరణ పనులు పూర్తయ్యేలా చూస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రహదారులపై సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రానికి కీలకమైన ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి. ఔటర్ రింగ్‌రోడ్డు, శంషాబాద్ విమానాశ్రయంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయి. నల్గొండ బైపాస్ రోడ్డు గురించి కేంద్రమంత్రి గడ్కరీతో చర్చించా. ఆర్ఆర్ఆర్‌ను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్ర మంత్రి చెప్పారు. యుటిలిటి ఛార్జీలు భరించేందుకు భారాస ప్రభుత్వం ఇష్టపడలేదు. దీంతో ఆ ప్రాజెక్టు కొంతకాలం ఆగింది. యుటిలిటి ఛార్జీలు భరిస్తామని మేం చెప్పడంతో మళ్లీ కదలిక వచ్చింది. ఈసారి రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)పై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించింది. నాగ్‌పూర్‌మంచిర్యాల హైవే నిర్మాణంపై కూడా కేంద్రంతో చర్చించాం. విజయవాడ హైదరాబాద్ హైవేను డెత్ రోడ్డు అని కేంద్రమంత్రి గడ్కరీ పేర్కొన్నారు. ఎన్‌హెచ్ 65పై 17 బ్లాక్ స్పాట్‌లను గుర్తించి మరమ్మతులు చేపట్టాం. విజయవాడహైదరాబాద్ హైవేను ఆరు లేన్లుగా మార్చే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తాం. డిసెంబరులోపే ఎన్‌హెచ్ 65 విస్తరణ పనులు పూర్తయ్యేలా చూస్తాం" అని మంత్రి తెలిపారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడకన సాగడంపై మంత్రి ఆరా తీశారు. కాంట్రాక్టర్ వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అధికారులు చెప్పగా.. ఈ అంశాన్ని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి కాంట్రాక్టర్‌ను మార్చడం లేదా, పనులు వేగవంతం చేయించాలని అధికారులకు సూచించారు. అంబర్‌పేట ఫ్లైఓవర్ పనులు తుది దశకు చేరాయని, మరో నెలరోజుల్లో ట్రాఫిక్‌కు అనుమతిస్తామని అధికారులు తెలిపారు.



# ప్రొటోకాల్ రగడ

**మొదటిపేజీ తరువాయి**

నిర్మించిన ఎంపీడీవో ఆఫీస్ బిల్డింగ్ ప్రారంభోత్సవం జరిగింది. ఆ సందర్భంగా మంత్రి వెంట.. రాజిరెడ్డి ఉండటంపై ఎమ్మెల్యే సునీతారెడ్డి అభ్యంతరం తెలిపారు. కాగా మంత్రి మనం తరువాత మాట్లాడుకుందాం అంటూ రిబ్బన్ కట్ చేసి ఆఫీస్ లోనికి వెళ్లిపోయారు. స్కూల్ వద్ద జరిగిన గొడవను దృష్టిలో ఉంచుకొని పోలీసులు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులెవరినీ ఎంపీడీవో ఆఫీస్ లోనికి అనుమతించలేదు. దీంతో ఇరుపార్టీల నాయకులు పోటా పోటీగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నువ్వెంత అంటే నువ్వెంత అంటూ తోపులాడుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. మంత్రి, ఎమ్మెల్యే ప్రోగ్రామ్ ముగించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాక పరిస్థితి సద్దుమణిగింది.

# బస్ స్టేషన్‌లో పుట్టిన చిన్నారికి జీవితకాలం ఉచిత బస్ పాస్

- ఆడశిశువుకు బర్త్ డే గిఫ్ట్
- టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కరీంనగర్ బస్‌స్టేషన్‌లో పుట్టిన చిన్నారికి ఆర్టీసీ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్‌ను అందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్‌లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడశిశువుకు బర్త్ డే గిఫ్ట్‌గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది.కరీంనగర్ బస్ స్టేషన్‌లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి చీరను అడ్డుకట్టి కాన్పు చేసి మానవత్వం చాటిన తమ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్ బస్ భవన్‌లో బుధవారం అభినందించింది. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వారిని ఘనంగా సన్మానించారు.ఈ నెల 16న కుమారి అనే గర్భిణీ, తన భర్తతో కలిసి భద్రాచలం బస్సు కోసం కరీంనగర్ బస్ స్టేషన్‌కు వచ్చారు. ఆమెకు బస్ స్టేషన్‌లో నొప్పులు ఎక్కువయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే 108 కాల్ చేసి సమాచారం ఇచ్చారు. ఈ లోగా నొప్పులు ఎక్కువ కావడంతో.. ఆర్టీసీ మహిళా సిబ్బంది ముందుకు వచ్చారు. చీరలను అడ్డుపెట్టి నార్మల్ డెలివరీ చేయగా ఆడపిల్ల పుట్టింది. అనంతరం అంబులెన్స్ సాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి.. సకాలంలో కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, లావణ్య, స్రవంతి, భవాని, రేణుక, రజనీ కృష్ణ, అంజయ్య సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మెచ్చుకున్నారు. ఆపద సమయంలో సేవాతత్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు.. వారి ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు.ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.



ఏఐసీసీ మాజీ జాతీయ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

# రాష్ట్రంలో ఐదురోజులు పాటు ఓమోస్తరు, భారీ వర్షాలు

**- రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో రాగల ఐదు రోజులు పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ను కూడా ఇష్యూ చేసింది. ప్రస్తుతం సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో కోస్తాంధ్రను ఆనుకొని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆవర్తనం ఉందని.. అలాగే సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో రాయలసీమ, పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం కొనసాగుతుందని ఐఎండీ పేర్కొంది. గోవా నుంచి దక్షిణ కోస్తాంధ్ర వరకు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో తూర్పుపడమర ద్రోణి బలహీనపడిందని పేర్కొంది. ఈ క్రమంలో రాగల ఐదురోజుల పాటు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వివరించారు. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. అలాగే పలుచోట్ల 4050 కిలోమీటర్ల వేగంతో వర్షాలు పడే అవకాశాలున్నాయని అధికారులు వివరించారు. రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్,నిర్మల్, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలుంటాయని వాతావరణ విభాగం తెలిపింది. ఈ నెల 22 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఐఎండీ కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.



# రాష్ట్రం సహకరిస్తే నిధులు తీసుకొస్తా

**మొదటిపేజీ తరువాయి**

స్వాగతం పలికారు. పోలీస్‌లు ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని నిర్వహించారు. ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్పీ నాగేంద్రచారి ఉన్నారు.

**రాజన్న సేవలో బండి సంజయ్**

రాజన్న ఆలయానికి వచ్చిన బండి సంజయ్‌కుమార్‌కు ఆలయ ఈవో రామకృష్ణ పూజలమొక్కను అందించి స్వాగతం పలికారు. ఆలయ ప్రోటోకాల్ పీఆర్వో సిరిగిరి శ్రీరాములు ఆధ్వర్యంలో అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు. ముందుగా కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం రాజన్న సేవలో పాల్గొన్నారు. మంత్రికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం, ఈవో స్వామి వారి శేషవస్త్రాలను, ప్రసాదాన్ని అందజేశారు.

**మార్కండేయ స్వామి సన్నిధిలో..**

కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత బండి సంజయ్ తొలిసారిగా జిల్లాకు రావడంతో బీజేపీ శ్రేణులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. వేములవాడ నుంచి సిరిసిల్లకు చేరుకున్న బండి సంజయ్‌కి చేనేత విగ్రహం వద్ద బీజేపీ నాయకులు స్వాగతించారు. అక్కడి నుంచి మార్కండేయ దేవస్థానానికి చేరుకున్నారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతించారు. మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పద్మశాలి సంఘం పక్షాన సన్మానాలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళచక్రపాణి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, కార్యదర్శి మండల సత్యం, మాజీ చైర్మన్ అడెపు రవీందర్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాణీరుద్రమరెడ్డి, పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు కాముని వనిత, యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి పూర్ణచందర్, పద్మశాలి భవన్ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాస్, గాజుల బాలయ్య, గుజ్జె తార, తాటిపాముల దామోదర్, పిస్క మధు, బీజేపీ పట్టణ ఆధ్యక్షుగు నాగుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, నియోజకవర ్గఇంచార్జ్ మల్లారెడ్డి, బీజేపీ నాయకులు పత్తిపాక సురేష్, శీలం రాజు, అన్నల్‌దాస్ వేణు, దుమాల శ్రీకాంత్, బోల్గం నాగరాజుగౌడ్, గూడూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి**

రాగులు 4,290, మొక్కజొన్న రూ.2,225, వేరుశెనగ 6,783, పొద్దుతిరుగుడు విత్తనాలు రూ.7280, నువ్వులు రూ.9,267, సోయాబీన్ (పసుపు) 4,892, పెసలు రూ.8,682, పత్తి (మధ్యరకం) రూ.7,121, పత్తి (లాంగ్ స్టెపెల్) రూ.7,521, కంది రూ.7,550, మినుము రూ.7,400కి చేరాయి.

అలాగే, మహారాష్ట్రలోని విధావన్ వద్ద గ్రీన్‌ఫీల్డ్ డీప్ డ్రాఫ్ట్ పోర్టును రూ.76,200 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇది పూర్తయితే ప్రపంచంలోనే టాప్ 10 పోర్టుల్లో ఒకటిగా నిలవనుంది. ఈ పోర్టు నిర్మాణం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు పది లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నట్లు అంచనా.

గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో మొత్తం రూ.7,453 కోట్లతో చెరో 500 మెగావాట్ల సామర్థ్యంతో ఆఫ్‌షోర్ పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే, వారణాసిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.2,869.65 కోట్లతో కొత్త టెర్మినల్ భవనం నిర్మాణంతో పాటు రన్‌వేల విస్తరణ ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించింది



# కరుణ అనేది కాంగ్రెస్ పార్టీ తత్వం

- కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే
- ఏఐసీసీ కార్యాలయంలో రాహుల్ జన్మదిన వేడుకలు.
- హాజరైన కాంగ్రెస్ అగ్రనేతలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. వారి సమక్షంలో రాహుల్ కేక్ కోసి తినిపించారు. ఇందులో పెద్దసంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారంతా అగ్రనేతకు శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్.. మీ నిబద్ధత, నిజాయతీ, ప్రజలకు మేలు చేయాలన్న మీ తపన ఎంతో మెచ్చుకోదగ్గది. బాధలో ఉన్న ప్రతి ఒక్కరి కన్నీరు తుడవడానికి మీరెప్పుడూ ముందుటారు. ఈ మిషన్ ఇలాగే కొనసాగాలి. భిన్నత్వం, సామరస్యం, కరుణ అనేది కాంగ్రెస్ పార్టీ తత్వం. ఇవన్నీ మీ పనుల్లో కనిపిస్తాయి. సడలని పట్టుదలతో రాజ్యాంగ పరిరక్షణ కోసం మీరు పోరాడారు. సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నా'అని ఖర్గే తన ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.ప్రియమైన సోదరుడా మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. మన దేశ ప్రజల పట్ల మీకున్న అంకితభావం మిమ్మల్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుంది. మీరు నిరంతర పురోగతి సాధిస్తూ.. విజయం మీ కేరాఫ్ కావాలని కోరుకుంటున్నా' అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 'నా ప్రియమైన సోదరుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు. రాహుల్ నా స్నేహితుడు, నా తోటి యాత్రికుడు, మార్గదర్శి, తత్వవేత్త, గొప్ప నాయకుడు' అని ప్రియాంక గాంధీ ప్రశంసించారు.

# ప్రజల పక్షాన గర్జిస్తాం

**మొదటిపేజీ తరువాయి**




మాట్లాడారు.మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రజలకు ఇచ్చిన హామీలపై, నిరుద్యోగుల పక్షాన మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ నేతలు సమాధానం చెప్పకుండా ఎగిరెగిరి పడుతున్నారు. జీవన్ రెడ్డి సీనియర్ నాయకులు. మీరంటే మాకు గౌరవం ఉంది. కానీ సీనియర్ నాయకుడిగా ఉంటూ ఇలాంటి మాటలు మాట్లాడి మీ గౌరవాన్ని కోల్పోవడం మంచిది కాదు. మీకు అవగాహన ఉందో లేదో తెలియదు. హరీశ్ రావు ఏ సబ్జెక్ట్ మాట్లాడిన స్టడీ చేసి మాట్లాడుతారు. హరీశ్‌రావు నిరుద్యోగుల పక్షాన మాట్లాడుతూ..గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 సెలెక్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మీరు దానికి సమాధానం చెప్పకుండా 1:100 చేయలేం. చేస్తే కోర్టుకు వెళ్లి స్టే తెస్తరు అని మాట్లాడుతున్నారు. ఈ అంశంపై మీకు నాలెడ్జి లేదని మీరే బయటపెట్టుకున్నారు. ఎప్పుడంటే ఎప్పుడు చేంజ్ చేసుకోవచ్చని బైలాస్ ఉన్నాయి. వైఎస్సార్ కేబినెట్‌లో జీవన్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు 1:100 పిలిచారు. తనకు తెలియదు అంటే సిగ్గుచేటుగా ఉందని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు.

గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న భట్టి విక్రమార్క కూడా గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 పిలవాలని డిమాండ్ చేశారు. మరి మీరు అధికారంలో ఉన్నప్పుడు ఇలా.. లేనప్పుడు అలా మాట్లాడటం సరికాదు. మొన్న ఏపీలో గ్రూప్2 ఎగ్జామ్స్ 1:50 పెట్టినప్పుడు, అభ్యర్థుల డిమాండ్ మేరకు 1:100 పిలవడం జరిగింది. ఇదేమీ కొత్త పరిస్థితి కాదు. చిల్లరమల్లర కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీశ్‌రావు మీద నోరు పారేసుకోవడం సరికాదు. కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. మీ మాటలకు భయపడేవారు ఎవరూ లేరు. ప్రతి హామీనీ నెరవేర్చే వరకు ప్రజల పక్షాన గర్జిస్తాం. ఏడు చెరువుల నీళ్లు తాగిస్తాం. భయపడే ప్రసక్తే లేదు. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఏడు నెలలు అయినా హామీల నెరవేరలేదు. ఈ ఆరు నెలల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు కానీ.. ఆరు స్కామ్స్ చేశారు. కాంగ్రెస్ కుంభకోణాలను ప్రజలు గమనిస్తున్నారు. హామీలు నెరవేర్చకపోతే.. ప్రజలు సరైన సమయంలో కర్రుకాల్చి వాత పెడుతారు అని కాంగ్రెస్ నాయకులను హెచ్చరిస్తున్నాం. హరీశ్‌రావు మీద మాట్లాడేటప్పుడు ఆలోచించుకుని మాట్లాడాలి. హరీశ్‌రావు ప్రజల పక్షాన ప్రశ్నలు అడిగారు తప్ప ఎవర్నీ వ్యక్తిగతంగా దూషించలేదు. ఎదురుదాడులకు దిగినా.. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చు వరకు ప్రజల పక్షాన గర్జిస్తూనే ఉంటామని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.




# నీట్ అక్రమాలపై దేశవ్యాప్త ఆందోళన

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, విపక్షాలు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో జూన్ 21న యోగా డే రోజున నీట్‌లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. జూన్ 21న దేశవ్యాప్తంగా అన్ని పార్టీ యూనిట్లలో నిరసనలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం కోరారు. నీట్ పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగాయని చెప్పడానికి బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులే నిదర్శనమని ఆయన అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వ్యవస్థీకృత అవినీతి స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు.

దేశవ్యాప్తంగా నిర్వహించే పరీక్షల్లో జరిగే ఇటువంటి అక్రమాలు పరీక్ష ప్రక్రియల విశ్వసనీయతను దెబ్బ తీస్తాయన్నారు. దీని వల్ల ఎందరో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా కఠిన చట్టాలను అమలు చేస్తామని, యువత భవిష్యత్తుకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే విద్యార్థులకు న్యాయం అందేలా చేయడం కోసం తాము దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తున్నామని తెలిపారు.

# కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్ ను సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగింపు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



పోలీస్ అంటే ఆపదనుంచి కాపాడాతారన్నది ప్రజల నమ్మకం. కానీ ఆ నమ్మకాన్నే వమ్ము చేస్తూ అఘాయిత్యానికి పాల్పడితే, తోటి మహిళా కానిస్టేబుల్ అని కూడా చూడకుండా బెదిరించి, భయపెట్టి లొంగదీసుకుని లైంగికదాడికి పాల్పడితే, సర్వీస్ రివాల్వర్ చూపించి చంపేస్తానని బెదిరిస్తే, పోలీస్ అయినా ఆ బాధితురాలకు దిక్కెవ్వరు? కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ భవానీసేన్, తోటి మహిళా కానిస్టేబుల్పై అఘాయిత్యానికి ఒడిగట్టిన ఘటన సభ్యసమాజాన్ని నివ్వెరపరిచింది. నాలుగు రోజుల క్రితం స్టేషన్లో తన విధులు ముగించుకుని, బాధితురాలు తన గదికి రాగా, అర్ధరాత్రి సమయంలో ఎస్ఐ ఆమెపై లైంగిక దాడికి తెగబడ్డాడు. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించినా, ఎస్ఐ రివాల్వర్ చూపించి ఆమెను భయపెట్టాడు. అరిస్తే చంపేస్తానంటూ, అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవ్వరికీ చెప్పినా నీ అంతు చూస్తానంటూ బెదిరించాడు. ఎస్ఐ దాష్టీకంపై మహిళా కానిస్టేబుల్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా వారు విచారణ జరిపి, కేసు నమోదు చేసి ఖూద్ ఉదయం భవానీసేన్ను అరెస్ట్ చేశారు. అనంతరం భూపాలపల్లి కోర్టుకు తరలించారు. న్యాయస్థానం రిమాండ్ విధించగా, ఎస్ఐను అక్కడి నుంచి కరీంనగర్ జైలుకు తరలించారు. కాళేశ్వరంలో జరిగిన ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం శిక్షిస్తామని మంత్రి శ్రీధర్ బాబు ఈ ఘటనపై స్పందిస్తూ తెలిపారు.2022 జులైలో ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన పోలీస్ స్టేషన్ పరిధిలో లైంగిక దాడులకు పాల్పడడంతో అప్పట్లోనే భవానీసేన్పై కేసు నమోదైంది. పోలీస్ గా తన హోదా అడ్డుపెట్టుకుని, మరో ముగ్గురు మహిళా కానిస్టేబుళ్లను లైంగిక దాడులకు పాల్పడ్డారన్న అభియోగాలు ఉన్నాయి.

ఎస్ఐ తరుచుగా లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడే వ్యవహారం పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠ దిగజార్చే విధంగా ఉంది. ఎస్ఐపై ఈ పరిస్థితుల్లో విచారణ చేయడం సరైన నిర్ణయం కాదనే ఆలోచనతో కాళేశ్వరం ఎస్ఐ భవానిసేన్ పై ఎలాంటి విచారణ లేకుండానే భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లుగా మల్టీజోన్ I ఐజీ ఏవీ రంగనాథ్ వెల్లడించారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ



**అడ్డగూడూరు,విశాలభారతి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మరియు ఏసిసి నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అగ్ర నేత రాహుల్ గాంధీకీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. 30 ఏళ్లుగా పార్టీ జెండాని మోస్తూ నికార్సైన కాంగ్రెస్ శ్రేణుల శ్రమ ఫలితమే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, అదేవిధంగా జిల్లాలో రెండు ఎంపీ సీట్లు, అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకోవడం అన్నారు. ఇంటి ఉత్సాహంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా కబురందిస్తే ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం అడ్డగూడూరు పట్టణ కేంద్రానికి చెందిన ఎంపీటీసీ గూడెపు (పెండేల) భారతమ్మ గారి భర్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు పాండు గారి నాన్న ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కప్పల రాజేష్ వాళ్ళ నాన్న రాములు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన ఆకుల వెంకన్న ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నర్సయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, వంగాల సత్యనారాయణ, పూలపల్లి సోమిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**సైదాపూర్, విశాల భారతి** మండల కేంద్రంలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయబరేలీ ఎంపీ ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడిన నాయకుడు రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు సైదాపూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీకి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సంవత్సరం మీకు అపారమైన ఆనందాన్ని, మంచి ఆరోగ్యాన్ని, సానుకూల మార్పును తీసుకురావడానికి మరింత శక్తిని తీసుకురావాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, మిట్టపేల్లి కిష్టయ్య, సారబుడ్ల రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దాసరి రఘు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



## భక్తు రాజ్ కుమార్ సేవలు అభినందనీయం

■ హన్మండ్ల భాస్కర్

**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని ఆకునూర్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా భక్తు రాజ్ కుమార్ చేసిన క్రీడా సేవలు అభినందనీయమని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని ఆకునూర్ ఉన్నత పాఠశాలలో పిఈటీ గా పనిచేసి కేశవపట్నం ఉన్నత పాఠశాలలో పీడీగా ప్రమోషన్ పొందిన భక్తు రాజ్ కుమార్ ను బుధవారం ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి తో కలిసి హన్మాండ్ల భాస్కర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులను వాలీబాల్ లో రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దడంలో రాజ్ కుమార్ అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. క్రీడలతోపాటు విద్యార్థులకు సాంఘిక శాస్త్రం గణిత శాస్త్రాలను కూడా బోధించి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు. గత సంవత్సరం ఎస్ జి ఎఫ్ వాలీబాల్ ఉమ్మడి జిల్లా స్థాయి టౌర్నమెంటును మారుమూల ప్రాంతమైన ఆకునూరులో నిర్వహించి విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద చెరువు శిఖం హద్దులు ఏర్పాటు చేయాలి

**ఆర్మూర్, విశాల భారతి.** డొంకేశ్వర్ మండలంలోని దత్తాపూర్ గ్రామ పెద్ద చెరువు కబ్జాలకు గురిఅయిందని గ్రామ పెద్ద చెరువును అధికారులు సర్వే నిర్వహించి శిఖం గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు తాసిల్దార్ వెంకట రమణ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ దాదాపు 106 ఎకరాల విస్తీర్ణం ఉండే తమ గ్రామ పెద్ద చెరువు కబ్జాలకు గురియిందని, చెరువులో అక్రమ మొరం తవ్వకాల జరుపుతున్నారని అధికారులు వెంటనే స్పందించి అక్రమ మొరం తవ్వకాలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని,అలాగే మత్స్యకారులకు ప్రభుత్వం అందజేసిన భూమి సర్వే నంబర్లు గుర్తించాలని, వెంటనే చెరువు సర్వే చేసి శిఖం గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి తమ చెరువును కాపాడాలని గ్రామస్తులు కోరారు..



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నూతనకల్, విశాలభారతి:** యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆద్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి సూచన మేరకు, రాహుల్ గాంధీజన్మదిన వేడుకలను నూతనకల్ మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రశాంత్ రెడ్డి, మేడిపల్లి అశోక్, నేల్లుట్ల మహేష్, బంటు క్రాంతి, మద్ది శ్రవణ్ గౌడ్, జలగం గౌతమ్ గౌడ్, శీలం మధు, ఏనుగుతల యాక స్వామి, ఉమేష్, జటంగి మహేందర్, ఎలేంద్ర చారి, మల్లేష్ సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు



## గుడుంబా స్థావరాలపై మరిపెడ పోలీసుల దాడులు

**మరిపెడ, విశాలభారతి:** మండలంలోని గాలివారిగూడెం శివారు తిలవత్ తండా లో గుడుంబా స్థావరాలు పై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయగా,50 లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకున్నారు,ఐదుగురుపై కేసు నమోదు చేయడం జరిగింది. అని ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారు చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహమ్మారి లాంటి గుడుంబాకు అలవాటు పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సిఐ బానోత్ హాథిరామ్. సెకండ్ ఎస్సై గాంద్ర సంతోష్. మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదర్శ నాయకుడు రాహుల్ గాంధీ

**తొర్రూరు, విశాలభారతి:** దేశ రాజకీయాల దశా దిశా మార్చుతున్న ఆదర్శ నాయకుడు రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.న్యాయ్ యాత్ర తరువాత దేశ వ్యాప్తంగా మార్మోగిపోయిన పేరు రాహుల్ అని, గాంధీ కుటుంబ వారసుడిగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన రాహుల్.. తనదైన మార్క్‌తో దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించారన్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి అత్యంత బలీయ శక్తిగా ఉన్న బీజేపీని సమర్థంగా నిలువరించడంలో రాహుల్ సక్సెస్ అయ్యారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి రవీంద్రా చారి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సికిల్ సెల్ ఎనీ మియాను లేకుండా చేయాలి

**భద్రాచలం, విశాలభారతి:** సికిల్ సెల్ అనీమియా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజన గూడెంల లోని గిరిజన పిల్లలకు ఎక్కువగా వారసత్వంగా సంక్రమిస్తుందని వ్యాధి లక్షణాలు సంక్రమించిన పిల్లలనుంచి పెద్దల వరకు త్వరగా గుర్తించి సరైన వైద్య చికిత్సలు తీసుకుంటే వెంటనే నయమైపోతుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పెళ్ళాం వెంకట్రావు మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా వ్యాధి ప్రాణాంతకమైనది కాదని, ఈ వ్యాధి జన్యుపరంగా కాకుండా తల్లిదండ్రుల నుండి సంక్రమిస్తుందని ముఖ్యంగా మన శరీరంలో ఎర్ర రక్త కణాలు 120 రోజులకి నశించి తిరిగి కొత్త రక్త కణాలు వస్తుంటాయని,ఈ వ్యాధి సోకిన వారికి 20 రోజులలోనే ఎర్ర రక్త కణాలు నశించి మన శరీరానికి అంతా పాకిపోయి రక్తహీనత, విపరీతమైన నొప్పి, చేతులు కాళ్లు వాపు, ఇన్ఫెక్షన్లు రావడం, పెరుగుదలలో జాప్యం జరగడం, దృష్టి సమస్యలు, అవయవ నష్టం, అంధత్వం, తీవ్రమైన చాతినొప్పి గుండె జబ్బులు, అల్సర్ వంటి వ్యాధులు సంభవిస్తాయని, త్వరగా గుర్తించి సరైన చికిత్సలు చేసుకుంటే ఎటువంటి వ్యాధులు దరి చేరవని అన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ముందుగా సికిల్ సెల్ అనీమీయ టెస్టింగులు చేయించుకోవాలని ,పొరపాటున వ్యాధి లక్షణాలు కనిపిస్తే సరైన వైద్యం తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యవంతులుగా పుడతారని అన్నారు. కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,ఆర్డీవో దామోదర్ రావు,డి ఎం హెచ్ ఓ శిరీష ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ ,ఎడిఎంహెచ్వో భాస్కర్ ,ఏసీఎంవో రమణయ్య, ఏపీవో పవర్ మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు పోషకాహారం అందజేయాలి

■ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, విశాలభారతి:** అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భినీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా సంక్షేమ అధికారి, సి.డి.పి.ఓ లు, సూపర్వైజర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పోషకాహారం అందజేయాలని అన్నారు. బాలింతలు, గర్భిణులు, పిల్లల హాజరును క్రమం తప్పకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పోషకాహారం పంపిణీ చేయాలని చెప్పారు. పిల్లల ఎదుగుదల ఎత్తు బరువులను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. శారీరక, మానసిక ఎదుగుదలలో లోపాలు ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్స్ యాక్టివిటీస్‌లో పిల్లలు ఆటపాటలతో కూడిన విద్యను నేర్చుకునేలా ప్రోత్సహించాలన్నారు. అంగన్‌వాడీకేంద్రాల్లో పంపిణీ చేసే కోడిగుడ్లు నాణ్యత ప్రమాణాలను పరిశీలించుకోవాలని తెలిపారు. పాలు, పప్పు, కూరగాయలతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి రోజు మధ్యాహ్నం అందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణుల వివరాలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదు చేసుకునేలాఅవగాహనకల్పించాలని టీచర్లకు సూచించారు. ప్రసవం తర్వాత బాలింతలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలను తెలియజేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, సి.డి.పి.ఓ.లు, అంగన్ వాడీ సూపర్వైజర్స్, పాల్గొన్నారు.



## సమర్ధ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

■ సూర్యాపేట డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

**సూర్యాపేట, విశాలభారతి:** సుస్థిర ప్రభుత్వం, సమర్ధ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని సూర్యాపేట డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ గత 10ఏళ్లుగా ఆటుపోట్లు ఎదురుకున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం రాహుల్ గాంధీ అని అన్నారు. అటు బీజేపీకి,ఇటు మోదీకి పార్లమెంట్ లోపల, పార్లమెంట్ బయట ఆడుకున్న గొప్ప నేత రాహుల్ గాంధీ అని తెలిపారు. విద్వేషపు మార్కెట్ లో ప్రేమ దుకాణం అంటూ జోడో యాత్ర మొదలు పెట్టీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేయడం అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహుల్ గాంధీ పాత్ర ఎనలేనిదనీ కొనియాడారు. జోడో యాత్ర 2.0 మొదలు పెట్టి ఉత్తర భారతదేశం యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బీజేపీకి చుక్కలు చూపించినవ్యక్తి రాహుల్ గాంధీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మిమ్మల్ని రాళ్లతో కొట్టే రోజులు దగ్గరపడ్డాయి

■ కుంట్ల ధర్మార్జున్



**సూర్యాపేట, విశాలభారతి:** విద్యుత్తు కొనుగోలు, విద్యుత్ కేంద్రాల నిర్మాణం లో జరిగిన అవినీతిపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ ముందు తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం వాస్తవాలు వివరించినందుకే ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రెచ్చిపోయి మాట్లాడుతున్నాడని, తాను ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ హితవు పలికారు. సావు తప్పి కళ్ళు లొట్టబోయి గెలిచిన నీకు కోదండరామ్ ను విమర్శించే కనీస నైతిక అర్హత లేదని విమర్శించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భద్రాద్రి పవర్ ప్లాంట్ కాలం చెల్లిన టెక్నాలజీ తో కూడిన మిషనరీ తో నిర్మిస్తున్నారని, అధిక ధరలతో పక్క రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని మేము తెలంగాణ జన సమితిగా మాత్రమే కాదు తెలంగాణ జేఏసీగా 2016 నుండే మాట్లాడుతున్నామని, ప్రస్తుతం న్యాయ, సాంకేతిక నిపుణుల సమక్షంలో జరుగుతున్న విచారణలో తమ అవినీతి అక్రమాల పుట్ట బయటపడుతుందనే భయంతోటే సమస్యను పక్కదారి పట్టించేందుకు జగదీష్ రెడ్డి అవాక్కులు చవాక్కులు మాట్లాడుతున్నాడని తెలిపారు. తన పార్టీలో తన వ్యతిరేకులను బెదిరించినట్లుగానే మమ్మల్ని బెదిరిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ధర్మార్జున్ హెచ్చరించారు. ఒకవైపు విచారణ కమిషన్ ముందు ఎవరు వాంగ్మూలం ఇస్తే వాళ్ల మీద దాడి చేయడమే నీ ఉలిక్కిపాటుకు కారణం అర్థం అవుతుందని, తమ దొంగతనం బయటపడుతుందని ఎక్కడ జైలుకు పోవాల్సి వస్తుందోనని బిజెపి నాయకుల తోటి రహస్య మంత్రాంగం నడుపుతున్న నీకు కోదండరాం గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత నీకుందా? నిజంగా నీకు ఆ అర్హత ఉంటే కృష్ణా జిల్లాల్లో జరిగినటువంటి నష్టం పై ఎందుకు ఇన్నేళ్లు మౌనంగా కూర్చున్నావని, ఈరోజు నీకు ఉమ్మడి నల్గొండ అభివృద్ధి గుర్తుకొచ్చిందా కేవలం ఉమ్మడి నల్లగొండలో నీ పార్టీ నాయకులే నిన్ను బట్ట లూడపీకే టైం దగ్గరికి వచ్చింది కాబట్టి ఈరోజు నువ్వు నల్లగొండ అను కొత్త సెంటిమెంట్ డ్రామాతో మాట్లాడుతున్నావని ధర్మార్జున్ ప్రకటనలో పేర్కొన్నారు.




## ప్రపంచ మానవాళికి ఎర్ర జెండా దిక్సూచిగా నిలిచింది

■ దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమే
■ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రపంచ మానవాళికి విముక్తిమార్గం చూయించింది కమ్యూనిజం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం పెన్ పహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సత్య ఫంక్షన్ హాల్ లో రెండు రోజులపాటు జరగనున్న సిపిఎం సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిమాట్లాడారు.ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయం గా నిలుస్తుంది అన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారం ఆమె అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ఇటీవలజరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వంఅనేక హామీలు ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్ ను ఓడించిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిఐదు నెలలు నడుస్తున్నఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలలోకేవలం రెండు హామీలు మాత్రమే అమలు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ తక్షణమే ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని లేనియెడల ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్ రావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, సిపిఎం మండల కార్యదర్శిరణపంగా కృష్ణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ నాయకుడు రాహుల్ గాంధీ

**పాలకుర్తి, విశాలభారతి:** దేశ రాజకీయాల దశా దిశా మార్చుతున్న ఆదర్శ నాయకుడు రాహుల్ గాంధీ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ.. న్యాయ్ యాత్ర తరువాత దేశ వ్యాప్తంగా మార్మోగిపోయిన పేరు రాహుల్ అని, గాంధీ కుటుంబ వారసుడిగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన రాహుల్.. తనదైన మార్క్‌తో దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించారన్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి అత్యంత బలీయ శక్తిగా ఉన్న బీజేపీని సమర్థంగా నిలువరించడంలో రాహుల్ సక్సెస్ అయ్యారని అభిప్రాయపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో సర్వే సంస్థలు కూడా అంచనా వేయని రీతిలో ఇండియా కూటమి గణనీయ సంఖ్యలో సీట్లు సాధించడం వెనుక రాహుల్ కృషి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, యూత్ అధ్యక్షుడు మదాసు హరీష్, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, బీసీ సెల్ అధ్యక్షుడు బైకని ఐలేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, సోమ శ్రీకాంత్, ముస్కు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ నేత పవన్ కళ్యాణ్

**మణుగూరు, విశాలభారతి :** పవన్ కళ్యాణ్ ఒక విప్లవమని, నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరుగని పోరాటం సాగించిన ఆయన త్యాగంతో ప్రజల మన్ననలు పొందారని ప్రాముఖ దినపత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్, న్యూస్ నెట్ వర్క్ జనరల్ మేనేజర్ పసునూరి భాస్కర్ కొనియాడారు. బుధవారం మణుగూరు మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి పారుదల శాఖల మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో సంఘం కార్యాలయాన్ని పసునూరి భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పడి లేచిన కెరటంలా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చరిత్ర సృష్టించారని తెలిపారు. కార్యక్రమంలో బేతంచర్ల వెంకటేశ్వరరావు, మల్లేమొగ్గల రంగారావు, అడపా వెంకటేశ్వర రావు, కోటేశ్వర రావు పవన్ కళ్యాణ్ అభిమానులు వందలాది మంది పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పురోగతిపై కలెక్టర్ సమీక్ష

- పాఠశాల పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి విశాల భారతి:** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు నెల చివరి నాటికి పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి పై విద్యా శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద 345 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో కమిటీల ద్వారా పనులు చేయించడం జరుగుతుందనీ జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనుల పై మండలాల వారీగా పూర్తి అయిన పనులు, ఇంకా పూర్తి కాకుండా పనులు కొనసాగుతున్న వాటి వివరాలు, ఆలస్యానికి గల కారణాలను ఏ. ఈ లను ప్రశ్నించారు. నాణ్యతలో రాజీ పడేది లేదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. ఓ గోవిందరాజులు, సి.పి. ఓ చంద్రశేఖర రాజు, టి.ఎస్. ఈ. డబ్లూ. ఐ.డి.సి. ఉప కార్య నిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డి. ఈ.లు, ఏ. ఈ. లు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలను మూసివేయాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపెల్లి పవన్ సాయి



**అశ్వాపురం, విశాలభారతి:** మండలంలో ప్రైవేట్ పాఠశాలలు రెండు సంవత్సరాలుగా గుర్తింపు లేకుండా పాఠశాలను నిర్వహిస్తూ పిల్లల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తూ, పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని, ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం సహాయ కార్యదర్శి, ఈనపెల్లి పవన్ సాయి అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పాఠశాలల యాజమాన్య గుర్తింపును రద్దు చేయాలని పాఠశాల గుర్తింపు పత్రాల విషయంలో కూడా, నకిలీ పత్రాలను సృష్టించి మధ్య వర్తులతో గుర్తింపు పత్రం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వినికిడి కూడా ఉన్నది. అసలు రెండు సంవత్సరాలుగా పాఠశాల గుర్తింపు లేకుండా నిర్వహించినప్పుడు మండల విద్యాశాఖ అధికారి ఆ పాఠశాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం కూడా అనుమానాలకు దావిస్తుందనీ అన్నారు. ఈ విషయమై ఇరువురు విద్యాశాఖ అధికారులకు విన్నపిస్తే తక్షణమే పాఠశాలకు సీల్ వేయకుండా ఇంకా పాఠశాల నిర్వహించిన తీరు శోచనీయం ఇప్పుడు పాఠశాల యొక్క పాఠశాలలోని విద్యార్థుల రికార్డులు కూడా సవ్యంగా ఉన్నాయా లేవా అని పరిస్థితిలో ఆ పాఠశాల ఉన్నదని, ప్రస్తుత సంవత్సరానికి అడ్మిషన్లపై ఆ పాఠశాలలో కాకుండా మరొకచోట అడ్మిషన్లు చేయిస్తూ తల్లిదండ్రులకు త్వరలో ఆ పాఠశాలను ప్రారంభిస్తామని చెప్తున్నారని, తల్లిదండ్రుల ద్వారా తెలిసిన సమాచారం. ఈ రెండు సంవత్సరాలలో ఆ పాఠశాలలోని చదివిన విద్యార్థులు చదువుకు సంబంధించిన సర్టిఫికెట్స్ ను ఇచ్చే అధికారం పాఠశాల యాజమాన్యం వారికి ఉన్నదా లేదా అనే సందేహం కూడా తల్లిదండ్రుల్లో వ్యక్తం అవుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గ కార్యదర్శి, అక్కెనపల్లి నాగేంద్రబాబు, ఆదిత్య, రాము, రఘు, నరేష్, వెంకట్, రాజు, తదితరులు పాల్గొన్నారు.





# పక్కా ప్రణాళికతో పటాన్ చెరు డివిజన్ అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో పర్యటన

**పటాన్ చెరు,విశాలభారతి:** నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పలు కాలనీలలో అంతర్గత మురుగునీటి కాలువల సమస్య ఉందని , పరిష్కారానికి నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు. మార్కెట్ రోడ్డులో నిర్మిస్తున్న మీట్ మార్కెట్ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని స్మశాన వాటికలను పరిశీలించి, వాటి అభివృద్ధికి పలు సూచనలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన డివిజన్ కార్యాలయం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని, స్వచ్ఛ పటాన్ చెరు కోసం ప్రతి ఒక్కరు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖకు తక్షణమే మంత్రిని నియమించాలి



**షాబాద్ విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని రంగారెడ్డి బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కూతురు మహేందర్ డిమాండ్ చేశారు. ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభమైనప్పటికిని విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చేతగానితనం అని ఎద్దేవా చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు. ఎన్నికల్లో కల్లబొల్లి కబుర్లు, మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో అన్ని పరీక్షలు నిర్వహించడంతో పాటు పలు రాష్ట్ర, జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా విద్యాశాఖకు తక్షణమే మంత్రి నియమించి ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# పేదరికాన్ని అక్షరాస్యతతో పారదోలాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి విశాల భారతి:** బాలికలని ఉన్నత విద్యనభ్యసించే దిశగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు బుధవారం గ్రామీణ భాగస్వామ్య సంస్థ (వీఐపీ) ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన బాలికలకు వీఐపీ సంస్థ తరపున రూ.5వేల నగదు బహుమతి, రూ.20 వేల ఫిక్స్డ్ డిపాజిట్ లను ప్రదానం చేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, పాఠశాలకు, గ్రామ పంచాయతీ కి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ ...పేదరికం, అక్షరస్యత రెండింటికి పరస్పర సంబంధం ఉంటుందని, పేదరికాన్ని అక్షరాస్యత ద్వారా నిర్మూలించగలమని అన్నారు. బాలికల ఉన్నత విద్యకు ప్రోత్సాహం కల్పించడం ఎంతో ముఖ్యమని చెప్పారు. త్వరలో వెటర్నరీ కాలేజీ తెచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. అన్నా హజారే వంటి వారి స్ఫూర్తితో ఈ ప్రాంతంలో ఎన్నో మంచి కార్యక్రమాలు వీఐపీ సంస్థ చేపడుతుండడం ప్రశంసనీయమని అన్నారు.

**ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది : ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వీఐపీ సంస్థ ఎన్నో ఏళ్ళ నుంచి జిల్లాలో అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు వారికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, వీఐపీ సంస్థ ఈడి నాగేంద్ర స్వామి, డిఈఓ గోవింద రాజులు,మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ని సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

**వనపర్తి విశాల భారతి:** ఇటీవల ఐఏఎస్ అధికారులను బదిలీలు చేయడంతో ఇక్కడ పనిచేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేటకు బదిలీ అయ్యారు. వనపర్తి నూతన జిల్లా కలెక్టర్ గా ఆదర్శ్ సురభిని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కేతో, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు , నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతం చేసేలా చూడాలని కోరారు. ఆయన వెంట బిజెపి నాయకులు రామన్ గౌడ్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.



# యువత దేశ రక్షణలో బాధ్యతగా నడుచుకోవాలి

**వనపర్తి విశాల భారతి:** దేశ రక్షణతో పాటు మంచి క్యారీర్ సాధించడానికి యువత అగ్నివీర్ ను సద్వినియోగం చేసుకోవాలని వాయుసేన రిసోర్స్ పర్సన్, కల్నల్ సందీప్ పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి జిల్లాలోని బాలుర డిగ్రీ కళాశాల ఆడిటోరియం హాల్లో ప్రిన్సిపాల్ ఎన్.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అగ్నివీర్ అవగాహన సదస్సులో కల్నల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అగ్నివీర్ పై పూర్తి అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. 17 నుంచి 21 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి యువకులు అగ్నివీర్ లో చేరి దేశ రక్షణలో తమవంతు పాత్ర పోషించడమే కాకుండా ఉపాధి పొందవచ్చు అన్నారు. అగ్నివీర్ లు సాయుధ దళంలో విశిష్టమైన ర్యాంకును కలిగి ఉంటారని, 4 సంవత్సరాల వ్యవధి పూర్తి అయిన తర్వాత ఇతర రంగాలలో ఉపాధికోసం క్రమశిక్షణ, చైతన్యవంతమైన, ప్రేరేపిత, నైపుణ్యం కలిగిన వర్క్ ఫోర్స్ గా సమాజానికి తిరిగి వెళతారని తెలిపారు. 4 సంవత్సరాల తర్వాత అగ్నివీర్ లకు రూ. 11.71 లక్షల సేవానిధి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాస్, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్. అధికారి ధాం సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని కాపాడే అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ

**వనపర్తి విశాల భారతి:** జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వేడుకల్లో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు అందరు కలిసి కేకు కట్ చేసి కార్యకర్తలకు కేకు పంపిణీ చేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ.. భారత కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా వనపర్తి నియోజకవర్గం తరపున రాహుల్ గాంధీకి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని బడుగు బలహీన వర్గాలు అందరూ బాగుంటేనే దేశం బాగుంటుంది అని అందర్నీ ఒక తాటికి తెచ్చి రాజ్యాంగాన్ని కాపాడటం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న వీరుడు దేశ సంపద పేద ప్రజలకు పంచాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఇందిరమ్మ మనవడు రాహుల్ గాంధీ రాబోయే కాలానికి కాబోయే ప్రధానమంత్రి అని అన్నారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పీసీసీ సభ్యులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కన్నతండ్రే కాటేశాడు..

- మియాపూర్ బాలిక హత్య కేసులో సంచలనం



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్ బాలిక హత్య కేసులో భయానక వాస్తవం వెలుగులోకి వచ్చింది. జూన్ 7వ తేదీన మిస్సైన 12 ఏళ్ల బాలిక బానోతు వసంతను కన్నతండ్రే హత్య చేశాడని తేలింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మియాపూర్ ఏసీపీ పి. నర్సింహారావు మీడియాకు తెలిపారు.కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన కన్నతండ్రే కూతురు పట్ల కాలయముడు అవుతాడని ఎవరైనా ఊహిస్తారా..! అభం శుభం తెలియని ఆ బాలిక మాత్రం ఎలా ఊహిస్తుంది? సభ్యసమాజం తల దించుకునే ఘటన ఇది. మియాపూర్‌లో సంచలనం సృష్టించిన 12 ఏళ్ల బాలిక 'వసంత' అనుమానాస్పద మృతి కేసులో భయానక వాస్తవం వెలుగులోకి వచ్చింది. పాపను హత్య చేసింది కన్నతండ్రేనని తేలింది. అమ్మాయిని హత్య చేసి, 12 రోజులుగా కపట నాటకాలు ఆడుతూ పోలీసులనే తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. కామంతో కళ్లు మూసుకుపోయి, కన్నకుమార్తెతోనే కోరిక తీర్చుకునేందుకు ప్రయత్నించి.. 'అమ్మకు చెప్తా..' అని పాప అరవడంతో దారుణంగా కొట్టి చంపేశాడు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను మియాపూర్ ఏసీపీ పి. నర్సింహారావు,సిఐ దుర్గ రామలింగ ప్రసాద్,ఎస్ఐ రాజు లు బుధవారం మీడియాకు వెల్లడించారు. మహబూబ్‌బాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామం లక్ష్మణ తండాకు చెందిన బానోతు నరేష్ దంపతులు బతుకుదెరువు కోసం మియాపూర్ సమీపంలోని నడిగడ్డ తండాకు వలస వచ్చారు. ఇక్కడికి వలస వచ్చిన 15 రోజులకే కన్న కూతురిని నరేష్ హత్య చేశాడు.నరేష్ మద్యానికి బానిసవడంతో పాటు సెల్‌ఫోన్లో పోర్న్ చూసేందుకు అలవాటు పడ్డాడు. మియాపూర్ సమీపంలోని అడవిలోకి తన కూతురిని తీసుకెళ్లిన నరేష్ కోరిక తీర్చాలని బలవంతపెట్టాడు. భయపడిపోయిన బాలిక అమ్మకు చెప్తానని అరవడంతో హతమార్చాడు. ఆ తర్వాత తానేమీ ఎరుగనట్టు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తన కూతురు కనిపించడం లేదని మిస్సింగ్ కేసు పెట్టినట్టు చెప్పారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు తండ్రే ఈ హత్య చేశాడని గుర్తించారు.




# వర్షా కాలంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా విధులను నిర్వర్తించాలని శేరిలింగంపల్లి జడ్సీ స్నేహ శభరీష్ జిహెచ్ఎంసి లోని వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. అనునిత్యం అప్రమత్తంగా ఉండి అవసరమైన ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మాన్సూన్ బృందాలతో జడ్సీ స్నేహ బుధవారం తన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినందున నివారణ చర్యలు చేపట్టాలన్నారు.నాలాల ఆక్రమణలను తొలగించాలని, వర్షపు నీరు ఆటంకం లేకుండా ముందుకు సాగేలా చూడాలన్నారు. నాలాల్లో చెత్త ఇతర వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికపుడు శుభ్రం చేయించాలని జడ్సీ ఆదేశించారు. నీటి నిల్వ ప్రాంతాలలో చర్యలను ఎప్పటికపుడు నివేదించాలని జడ్సీ స్నేహ శబరీష్ స్పష్టం చేసారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పలు విభాగాలతో సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.ఈ కార్య్రమంలో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## కంటి పరీక్షలు నిర్వహించిన బీబీసీ, ఎల్వీసి బృందం

**మణుగూరు, విశాలభారతి :** కమలాపురం గ్రామంలో భాను బ్లడ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నాడు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 100 మందికి పైగా వృద్ధులకు ,చిన్న పిల్లలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాను బ్లడ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రాఘవులు మాట్లాడుతూ పేదవారికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు ఇచ్చి అవసరమైన పేషెంట్లకు ఆపరేషన్ అవసరమైతే వెంటనే వారిని పాల్వంచ లేదా హైదరాబాదు తరలించి వారికి ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహిస్తామని వారు తెలిపారు. అనంతరం మణుగూరు ఎల్వి ప్రసాద్ బ్రాంచ్ ఆస్పటల్ డాక్టర్ బండ అశోక్ మాట్లాడుతూ ఆయా మండలాలలో, గ్రామాల్లో మేము నిర్వహించే ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంతపురి శివకుమార్, ఆకిన సతీష్ గ్రామస్తులు సంతపురి కొండబాబు, మునిగల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా పోటీలు ఎంతో అవసరం

- విష్ణుసేన యూత్ అధ్యక్షులు గుర్రాల విష్ణువర్ధన్రెడ్డి

**షాబాద్ విశాల భారతి** క్రీడకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడ పోటీలు ఎంతో ఉపయోగపతయ్యాని విష్ణుసేన యూత్ అధ్యక్షులు గుర్రాల విష్ణువర్ధన్రెడ్డి పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో విష్ణుసేన యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడకారులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి గెలుపొందిన రుద్రారం జట్టుకు రూ. 10 వేలు నగదు కప్ను అందజేశారు. రెండవ బహుమతి గెలుచుకున్న రుద్రారం జట్టుకు 5వేల నగదు కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడకాచుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి క్రీడ పోటీలు ఎంతో దోహదపడుతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలకు తగిన ప్రధాన్యత ఇవ్వాలని చెప్పారు. గెలుపోటములు సమానంగా స్వీకరించినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్రెడ్డి, మాణిక్యం. రవి, అప్లైయ్ు మార్ అక్షయ్, టిల్లు, శివకుమార్., కుమ్మరి మాణిక్యం, సాయి, గ్రామస్తులు, యువకులు తదితరులున్నారు.



## ఆర్ఎంపీకి మిత్రుల ఆర్థిక సాయం

**పాలకుర్తి, విశాలభారతి:** భార్యను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న ఆర్ఎంపీకి తోటి ఆర్ఎంపీలు అండగా నిలిచారు. మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ కోనేటి రమేష్ భార్య పద్మ (40) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం ఆర్ఎంపీపీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి మండల కమిటీ అధ్యక్షుడు చిట్యాల వేణు, గౌరవ అధ్యక్షుడు పోగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బిర్రు సోమేశ్వర్ తదితరులు పరామర్శించారు.బాధితుడికి రూ. 10,000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీలు వేముల శ్రీనివాస్, చిదురాల మహేందర్, యామ రమేష్, గుగులోత్ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టుకు ఢీ కొట్టిన టవేరా



**దేవరుప్పుల, విశాలభారతి:** సింగరాజు పల్లి గ్రామంలో తిరుమలగిరి నుండి ఉప్పల్ రోజువారీగా ట్రావెల్ గా నడుస్తున్న ఏపీ 04 టివి 5420 నెంబర్ గల టవేరా సాయంత్రం 6 30 ని"లకు లారీని ఓవర్టేక్ చేస్తూ అదుపుతప్పి లెఫ్ట్ నుండి బండి రైట్ కు ఉన్న కల్వర్టుకు ఢీ కొట్టిన వ్యాన్ అందులో పది మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. అందులో భాగంగా నలుగురు ఆకస్మికంగా ఉండగా వారిని అంబులెన్స్ సహాయంతో జనగాం ఏరియా హాస్పిటల్ తరలించడం జరిగింది. అందులో 30 రోజుల పసిపాప తలకిందులుగా కొట్టుకొని ఇబ్బంది పడటం వలన గ్రామంలోని చికిత్స కేంద్రానికి వెళ్లగా జనగామ చిన్నపిల్లల హాస్పిటల్ వెళ్ళమని వైద్యులు తెలిపారు. మిగతా ఐదుగురికి స్వల్పంగా గాయాలు తగిలాయి. టవేరాకు సంబంధించిన డ్రైవర్ పరారీలో ఉన్నాడు, ఈ యొక్క విషయాన్ని దేవరుప్పుల ఎస్సై చెన్నకేశవులకు ఇన్ఫామ్ చేయగా ఎంక్వైరీలో ఉన్నారు.



## ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ

**ధర్పల్లి విశాల భారతి**ధర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో బాలబాలికలకు అమ్మ కమిటీ అధ్యక్షురాలు దేవతి లక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ చెలిమెల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రాజేంద్ర సాహెబ్ తో కలిసి నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## రాహుల్ గాంధీ ప్రజల మనిషి

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పటాన్ చెరులో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**పటాన్ చెరు,విశాలభారతి:** రాహుల్ గాంధీ ప్రజల మనిషని, బీజేపీ అరాచక పాలనను ఎండగడుతూ అనునిత్యం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కోల్కూరి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని నీలం మధు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాహుల్ గాంధీ జన్మదినమైన జూన్ 19న పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం జన్మించిన పిల్లలకు ఒక్కొక్కరికి రూ. పదివేలను ప్రకటించారు. బుధవారం జన్మించిన ఒక మగ బిడ్డకు మంత్రి సురేఖ చేతుల మీదుగా పదివేల రూపాయల చెక్కును అందజేశారు. రాహుల్ జన్మదిన సందర్భంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం పట్ల నీలం మధును మంత్రి కొండా సురేఖ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, పటాన్ చెరు కాంగ్రెస్ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కొల్లూరు మల్లేష్, చంద్రారెడ్డి,సదర్ మల్లేష్, యూసుఫ్,గుండ్ల మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండలాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా..

- ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**పటాన్ చెరు,విశాలభారతి:**కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న ముదిరాజ్, అక్కలి శ్రీనివాస్, సడబోయిన రవి, భువన్, నాగేంద్ర, ఈశ్వర్, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్కు స్వాగతం పలికిన గోదావరి అంజిరెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:** కరీంనగర్ ఎంపీగా గెలుపొంది ఢిల్లీలో కేంద్ర సహాయక మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించి కరీంనగర్ వెళ్తున్న సందర్భంగా బండి సంజయ్ కు షామీర్ పేట బృందావన్ గార్డెన్ లో బీజేపి నేతలు ఘన స్వాగతం పలికారు. బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.నేతలు అంజిరెడ్డి, భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి మంత్రి బండి సంజయ్ కు స్వాగతం పలికారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.



## జర్నలిజానికి దిక్సూచి రామోజీ రావు

- మాజీ కేంద్ర మంత్రి వర్యులు సర్వే సత్యనారాయణ

**ఎల్బీనగర్ విశాలభారతి:**ఈనాడు సంస్థల అధినేత రామోజీ ఫిల్మ్ సిటీ లోని వారి నివాసానికి వెళ్లి స్వర్గీయ రామోజీ రావు చిత్రపటానికి మాజీ కేంద్ర మంత్రి వర్యులు సర్వే సత్యనారాయణ , గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగ రెడ్డిలు పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. తదుపరి రామోజీరావు కుమారుడు కిరణ్ MD ఈనాడు గ్రూప్ కిరణ్ ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## ప్రజల మనిషి రాహుల్ గాంధీ

- శ్రీ గణేష్ ప్రశంసలు



**విశాలభారతి, కంటోన్మెంట్;**రాహుల్ గాంధీ ప్రజల మనిషని, దేశ ప్రజల కోసం అనునిత్యం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారుకాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలో వార్డ్ 4 పీకేట్ చౌరస్తా, న్యూ బోయిన్పల్లి, వార్డ్1 కంటోన్మెంట్ గ్రౌండ్, వార్డ్2 ఇందిరా గాంధీ చౌరస్తా లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు అభిమానులు,పాల్గొన్నారు..




## గీతంలో ఎఫ్ పీజిఏలు వాటి సామర్థ్యాలపై కార్యశాల

**పటాన్ చెరు, విశాలభారతి:**హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఈఈసీఈ విభాగం ఈనెల 2728 తేదీలలో 'ఎఫ్ పిజిఏలు వాటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడం' అనే అంశంపై రెండు రోజుల ప్రయోగాత్మక కార్యశాలను నిర్వహించనుంది. ఫీల్డ్ప్రోగ్రామబుల్ గేట్ ఆరేస్ (ఎఫ్ పిజిఏ)పై అధ్యాపకులు, పరిశోధకులకు సమగ్ర అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు వర్క్ షాప్ నిర్వాహకుడు ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల బుధవారం వెల్లడించారు. ఈ కార్యశాలలో ఎఫ్ పిజిఏ ఆర్కిటెక్చర్, డిజైన్ మెథడాలజీలు, ప్రోగ్రామింగ్ టెక్నిక్ పై దృష్టి సారించే సిద్ధాంతిక సెషన్ తో పాటు ప్రాక్టికల్ ల్యాబ్ లు ఉంటాయన్నారు. సిగ్నల్ ప్రాసెసింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, కృత్రిమ మేథతో సహా వివిధ రంగాలలో ఎఫ్పీజీఏల బహుముఖః అనువర్తనాలను అన్వేషించే అవకాశం ఇందులో పాల్గొనేవారికి ఉంటుందని కన్వీనర్ తెలిపారు. ఇందులో పాల్గొనే వారికి వాస్తవ ప్రపంచ కేస్ స్టడీస్, ప్రాజెక్టుల ద్వారా కోర్టఎల్ టెక్నాలజీస్ నిపుణులు మార్గనిర్దేశనం చేస్తారని, సంక్లిష్ట సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఎఫ్ పిజిఏల సామర్థ్యాన్ని ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ అధ్యాపకులు, పరిశోధకపీజీ విద్యార్థులు పాల్గొనవచ్చని, కార్యశాల విజయవంతంగా పూర్తయ్యాక వారందరికీ ప్రశంసా పత్రాలను బహుకరిస్తామని తెలిపారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు ఈనెల 24వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, సీట్లు పరిమితంగా ఉన్నందున ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాల కోసం ప్రొఫెసర్ ప్రశాంత ఆర్.ముడిమేలను pmudimel@gitam.edu ఈమెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.



## అవగాహనతోనే సికిల్ సెల్ అనీమియా నిర్మూలన సాధ్యం

- ఎమ్మెల్యే శ్రీ గణేష్

**విశాలభారతి,కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో వార్డ్1 బాబుజి నగర్ ఏరియాలో ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో నిర్వహించిన ప్రపంచ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్హాజరయ్యారు.. 2047 నాటికి సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు కట్టుబడి ఉందని తెలియజేశారు. అలాగే సమీపంలోని ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రత్యేక ప్రచార శిబిరాలలో పరీక్ష సౌకర్యం ఉన్నాయని తెలిపారు. అనంతరం డ్రాగన్ బోట్ ఛాంపియన్ షిప్ ఆటలో విజయం పొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. విద్యార్థులకు ఎల్లప్పుడు సహకారం ఉంటుందని, ఆట పోటీల్లో చురుగ్గా పాల్గొని జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాగోత్ లాలుగారు,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటాజి , కంటోన్మెంట్ మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, ముప్పిడి మధుకర్,స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి, హెల్త్ ఆఫీసర్ సృజన, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- గవర్నమెంట్ పాఠశాలలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ
- కేక్ కట్ చేసి,పేదలకు అన్నదాన కార్యక్రమం

**విశాలభారతి,కూకట్ పల్లి :**కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వాడ వాడల్లో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ జూడో యాత్ర, నాయ యాత్ర చేసి దేశంలో బిజెపిని తలదన్నే పార్టీగా ఇండియా కూటమి బలం చేకూర్చిందని గుర్తు చేశారు. రాహుల్ తలుచుకుంటే గతంలోనే ప్రధాని అయ్యేవారు కానీ ప్రజలు ఆశీర్వాదంతో ప్రధాని పీఠం పై ఎప్పటికైనా రాహుల్ గాంధీ కూర్చుంటారని ఆశించారు. రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి ,బచ్చు రాజు , డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ , అరవింద్ రెడ్డి ,మేకల మైకల్ ,ఫణి కుమార్, బాబ్జి కుమార్ ,నల్లి నీ కాంత్ చౌదరి ,శివ చౌదరి, నాగమల్లేశ్వరరావు, రాజు ముదిరాజ్, నితీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, సోను మహిళా నాయకురాలు బండి సుధా, సంధ్యారాణి, జోజమ్మ, తదితరులు పాల్గొన్నారు

# సందీప్ కిషన్, '#SK30 హైదరాబాద్‌లో షూటింగ్



సందీప్ కిషన్ తన ల్యాండ్‌మార్క్ 30వ మూవీ #SK30 కోసం"ధమాక" డైరెక్టర్ త్రినాధరావు నక్కినతో జతకట్టారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రాజేష్ దండా ఈ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని ప్రొడ్యూస్ చేస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ సినిమా ఇప్పుడు హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ మూవీ హ్యూజ్ స్కేల్ లో రూపొందుతోంది. లవ్ అండ్ ఎమోషన్ తో నిండిన హార్ట్ వార్మింగ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైనర్‌లను తీసుకురావడంలో పేరుపొందిన త్రినాధరావు నక్కిన, సందీప్ కిషన్‌ని కంప్లీట్ డిఫరెంట్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. అతని క్యారెక్టరైజేషన్ కంప్లీట్ రిఫ్రెషింగా వుంటుంది. త్రినాధ రావు నక్కినతో సక్సెస్ ఫుల్ పార్ట్నర్‌షిప్ వున్న రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ కథ, స్క్రీన్‌ప్లే , డైలాగ్‌లను రాశారు. ఈ మూవీ వారి కాంబో నుంచి సిగ్నేచర్ ఎంటర్టైనర్ అవుతుంది.

# లెవెన్ యూనిక్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్



నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఈ సినిమా టీజర్ ని హీరో నిఖిల్ ట్విట్టర్ ద్వారా లాంచ్ చేశారు. ''లెవెన్' టీజర్ చాలా ఎంగేజింగ్ అండ్ స్టన్నింగ్ గా వుంది. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్" చెప్పారు నిఖిల్. 'రంజిత్ లాంటి ఎఫిషియంట్ పోలీస్ ఆఫీసర్ ఈ కేసుని ఎందుకు క్రాక్ చేయలేకపోయాడో ఇప్పుడు అర్ధమౌతోంది' అంటూ నవీన్ చంద్ర వాయిస్ ఓవర్ తో మొదలైన టీజర్ అవుట్ అండ్ అవుట్ ఎంగేజింగ్ గా వుంది. లోకేశ్ అజ్ల్స్ ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ని చాలా యూనిక్ అండ్ గ్రిప్పింగ్ గా ప్రజెంట్ చేశారు. నవీన్ చంద్ర పెర్ఫార్మెన్స్ క్యారెక్టర్, పెర్ఫార్మెన్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. మ్యూజిక్, విజువల్స్, ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్ లో వున్నాయి. టీజర్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. లెవెన్ కథ విన్న వెంటనే చాలా బావుందనిపించింది. ఈ సినిమాని తమిళ్, తెలుగు ఒరిజినల్ గా, ఒక షాట్ ని రెండు సార్లు షూట్ చేయడం జరిగింది. ఎనిమిది నెలలు ప్రీ ప్రొడక్షన్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ కోసం ఇంత పాషన్ గా పని చేసిన నిర్మాతలని నేను ఇప్పటిదాక చూడలేదు. సినిమాకి కావాల్సిన ప్రతిది సమకూర్చారు. ఈ సినిమాతో తెలుగులోకి వస్తున్నారు. ఖచ్చితంగా మంచి విజయం అందుకుంటారు. చాలా ఇంటెన్స్ గా క్లియర్ గా తీర్చిదిద్దిన ఈ సినిమా ఇది. బ్యూటీఫుల్ ఫిలిం. ఈ థ్రిల్లర్ ఖచ్చితంగా సర్ ప్రైజ్ చేస్తుంది. రీసెంట్ గా మహారాజ సినిమా చూసి రెండు రోజులు నిద్రపట్టలేదు. అంత ఇంటెన్స్ గా వుంది. ట్విస్ట్ టర్న్స్ స్క్రీన్ ప్లే గురించి ప్రతిఒక్కరూ చాలా బాగా చెప్పారు. అలాగే లెవన్ లో కూడా లాంటి సర్ ప్రైజ్ ఇంటెన్స్ వుంటుంది. కథ, స్క్రీన్ ప్లే, యాక్షన్, యాక్టింగ్, అన్నీ అద్భుతంగా వుంటాయి. ఈ సినిమా చాలా బావుంటుంది. నా కెరీర్ లో బెస్ట్ థ్రిల్లర్ అవుతుంది. తప్పకుండా సినిమా థియేటర్స్ లో చూడండి' అని కోరారు.

# నిత్యగా సాక్షి వైద్య



చార్మింగ్ స్టార్ శర్వానంద్ కొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ ని లైన్ అప్ లో ఉంచారు. ఇటీవల 'మనమే'తో అలరించిన శర్వా ఇప్పుడు తన నెక్స్ట్ 37వ సినిమా షూటింగ్‌లో బిజీగా వున్నారు. సెన్సేషనల్ హిట్ సామజవరగమన ని అందించిన రామ్ అబ్బరాజు ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర ఈ ఎంటర్టైనింగ్ మూవీని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ రోజు వెరీ ట్యాలెంటెడ్ హీరోయిన్ సాక్షి వైద్యను బోర్డులోకి స్వాగతించారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా ఆమెను నిత్యగా పరిచయం చేశారు. ఈ చిత్రంలో ఆమె ఆర్కిటెక్ట్‌గా కనిపిస్తుంది. శర్వాతో జతకడుతోంది. పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.



# నింద అందరికీ నచ్చే చిత్రం అవుతుంది

## దర్శక నిర్మాత రాజేష్ జగన్నాథం



వరుణ్ సందేశ్ హీరోగా 'నింద' అనే చిత్రం రాబోతోంది. ఈ మూవీని ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ జగన్నాథం నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో యదార్థ సంఘటనల ఆధారంగా ఈ మూవీని తెరకెక్కించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. మైత్రీ మూవీస్ ఈ సినిమాను నైజాంలో రిలీజ్ చేస్తోంది. ఈ క్రమంలో దర్శక నిర్మాత రాజేష్ జగన్నాథం ఈ చిత్రానికి సంబంధించిన పంచుకున్న విశేషాలివే.. మాది నర్సాపురం. చదువుల కోసం నెల్లూరు, చెన్నై, యూఎస్ అంటూ తిరిగాను. యూఎస్‌లోనే ఉద్యోగం చేస్తూ ఉండిపోయాను. ఫిల్మ్ మేకింగ్ మీద ఇంట్రెస్ట్ ఉండేది. అక్కడే ఫిల్మ్ మేకింగ్‌లో కోర్సులు కూడా చేశాను. చిన్న చిన్నగా అక్కడే షార్ట్ ఫిల్మ్స్ చేశాను. ఓ షార్ట్ ఫిల్మ్‌కి అవార్డు కూడా వచ్చింది. వరుణ్ సందేశ్ గారికి ఈ కారెక్టర్ సెట్ అవుతుందని నమ్మాను. ఆయనకు ఇది మంచి కమ్ బ్యాక్‌లా ఉంటుందని భావించాను. అందుకే ఆయనకు కథ చెప్పాను. వరుణ్ సందేశ్‌కి కథ బాగా నచ్చడంతో సినిమాను ముందుకు తీసుకెళ్లాను. కాండ్రకోట మిస్టరీ అని నింద పోస్టర్ వదిలినప్పుడు అందరూ ఘోస్ట్ మీద సినిమా అని రాశారు. సర్లే ఏదో ఒకటి రాశారు.. ప్రమోషన్ కల్పిస్తున్నారని అనుకున్నాను. టీజర్ రావడంతో అందరికీ ఓ క్లారిటీ వచ్చింది. ఈ చిత్రంలో రియల్ ఇన్సిడెంట్స్‌ను బేస్ చేసుకుని కొన్ని సీన్లు రాసుకున్నాను. కల్పితం కూడా ఉంటుంది. నింద కథపై నాకు నమ్మకం ఉంది. నిర్మాతల కోసం ప్రయత్నించాను. వేరే వాళ్లు ఎందుకు? నా సినిమాను నేను నిర్మించాలని ఆ తరువాత అనిపించింది. అందుకే నిర్మాతగానూ మారాను. ప్రతీ రోజూ సెట్స్ మీద మా నాన్న గారు కూడా ఉండేవారు. చిన్న చిన్న ఖర్చులని ఆయన మ్యానేజ్ చేసేవారు. మలయాళం సినిమాలు చూసి.. ఇలాంటి చిత్రాలు మన వద్ద ఎందుకు రావని అంతా అనుకుంటారు. కానీ నింద చూశాకా.. మన వద్ద కూడా మంచి కాన్సెప్ట్ బేస్డ్ చిత్రాలు వస్తున్నాయి.. ఇదేదో బాగానే ఉందే.. బాగా తీశారే అని అనుకునేలా ఉంటుంది. అందరికీ నచ్చే చిత్రం అవుతుంది.

# ఏం రాధిక మెరిసి పోతున్నావ్

మెహబూబా, గల్లీ రౌడీ సినిమాలతో టాలీవుడ్ లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నేహా శెట్టి. ఈ అమ్మడు మొదటి రెండు సినిమాలతో నిరాశ పరిచినా కూడా అదృష్టం కొద్ది సిద్దు జొన్నలగడ్డతో కలిసి డీజే టిల్లు సినిమాలో నటించడం, ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడం జరిగింది. డీజే టిల్లు సినిమాలో రాధిక గా కనిపించిన నేహా శెట్టి ప్రేక్షకులను అలరించింది. అందంతో పాటు అమాయకత్వం మరియు కన్నింగ్ కలగలిపినట్లుగా నేహా శెట్టి నటించి మెప్పించింది. అందుకే ప్రస్తుతం వరుసగా సినిమాల్లో నటించే అవకాశాలను ఈ అమ్మడు సొంతం చేసుకుంటుంది. హీరోయిన్ గా ఈ అమ్మడు సినిమాలతో బిజీ బిజీగా నటిస్తున్నా కూడా సోషల్ మీడియా ద్వారా మాత్రం అందాల ఆరబోత ఫోటో షూట్స్ ను షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందాల ఆరబోత ఫోటోలతో కవ్వించింది. క్రాప్ టాప్ మోడల్ ఔట్ ఫిట్ లో నడుము అందం చూపిస్తూ క్లీవేజ్ షో చేస్తున్న నేహా శెట్టి అందానికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ స్థాయిలో అందాల ఆరబోత చేస్తుంది కనుకే నేహా కి వరుసగా ఆఫర్లు వస్తున్నాయంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ అంతకు మించి ఎక్స్ ప్రెషన్స్ ఇవ్వడంలో టాప్ అన్నట్లుగా ఉండే ఈ అమ్మడు తాజా ఫోటో షూట్ తో చూపు తిప్పకోనివ్వడం లేదు. ఈ స్థాయిలో అందాల విందు చేస్తున్న ముద్దుగుమ్మకి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

# కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం.. OMG

ఓ మంచి ఘోస్ట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్



వెన్నెల కిషోర్, నందితా శ్వేత, నవమి గాయక్, షకలక శంకర్, రజత్ రాఘవ్, నవిన్ నేని, రఘుబాబు ప్రధాన పాత్రల్లో నటించిన హారర్, కామెడీ ఎంటర్‌టైనర్ OMG (ఓ మంచి ఘోస్ట్). మార్క్ సెట్ నెట్‌వర్క్స్ బ్యానర్ మీద డా.అబినికా ఇనాబతుని నిర్మించిన ఈ చిత్రానికి శంకర్ మార్తాండ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో.. దర్శకుడు శంకర్ మార్తాండ్ మాట్లాడుతూ.. 'ఈ మూవీ స్క్రిప్ట్స్, డైలాగ్స్‌లో సహాయం చేసిన నా డైరెక్షన్ టీంకి, మత్తు వదలరా డైరెక్టర్ రితేష్ రానా గారికి థాంక్స్. మా నిర్మాత ఫాదర్ రాధాకృష్ణ గారికి థాంక్స్. అనూప్ రూబెన్స్ గారి వల్లే ఈ సినిమా ప్రారంభం అయింది. మా మీదున్న నమ్మకంతో అబినికా ఈ సినిమాను నిర్మించారు. సెట్స్ మీద మేం ఏం అడిగినా ఇచ్చారు. అలాంటి నిర్మాతలు ఇంకా ఎన్నో సినిమాలు తీయాలి. అనూప్ గారు ఆర్ఆర్ ఇచ్చిన తరువాత సినిమా నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లింది. మా ఆర్టిస్టులంతా కూడా అద్భుతంగా నటించారు. ఆండ్రూ గారి కెమెరా వర్క్ బాగుంటుంది. ఫైట్ మాస్టర్ గారు తక్కువ టైంలోనే మాకు కావల్సిన అవుట్ పుట్ ఇచ్చారు. ఆర్ట్ వర్క్ కూడా బాగుంటుంది. మా సినిమాను రిలీజ్ చేస్తున్న ఏసియన్ ఫిల్మ్స్, బాలాజీ ఫిల్మ్స్‌కి థాంక్స్. మా చిత్రం జూన్ 21న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత డా.అబినికా ఇనాబతుని మాట్లాడుతూ.. 'నిర్మాతగా ఇది మాకు మొదటి చిత్రం. శంకర్ గారు ఎంత బాగా కథ చెప్పారో.. అంతకు మించి అనేలా సినిమాను తీశారు. అందరూ చూడదగ్గ చిత్రమిది. జూన్ 21న మా చిత్రం రాబోతోంది. సినిమా చూసి ఎలా ఉందో చెప్పండి' అని అన్నారు.

# 'శివం భజే' పవర్ ఫుల్ టీజర్ విడుదల!!



గంగా ఎంటర్టైన్మెంట్స్ మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మాణంలో తెరకెక్కుతున్న తొలి చిత్రం 'శివం భజే'. ఇదివరకే టైటిల్, ఫస్ట్ లుక్ తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ చిత్ర టీజర్ నేడు విడుదలై అమాంతం అంచనాలను పెంచేసింది. అప్సర్ దర్శకత్వంలో న్యూ ఏజ్ కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సస్పెన్స్ , యాక్షన్, థ్రిల్ ఎలిమెంట్స్ తో పాటు డివోషన్ కూడా ఉన్నట్టు టీజర్ లో తెలుస్తుంది. హీరో అశ్విన్ కి ఏదో మానసిక సమస్య ఉన్నట్టు బ్రహ్మాజీ, హైపర్ ఆది లతో చెప్పడం, ఇన్వెస్టిగేషన్ లో బాలివుడ్ నటుడు అర్బాజ్ ఖాన్, మురళీ శర్మ, సాయి ధీన వంటి పలువురు నటులు నిమగ్నమై ఉండడం, అయ్యప్ప శర్మ ద్వారా వీటన్నిటి వెనక దైవం ఉనికి ఉందని తెలియజేయడం, అశ్విన్ బాబు రౌద్ర రూపంలో రౌడీలను శూలంతో ఎత్తి పడేయడం... అన్నిటినీ మించి చివరగా అదిరిపోయే సీజీ విజువల్స్ లో దాచిన శివుడి దర్శనం, దానికి వికాస్ బడిస బ్యాగ్రౌండ్ స్కోర్ గూస్ బంప్స్ ఇస్తాయి. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ''వైవిధ్యమైన కథతో మా సంస్థ గంగా ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం 'శివం భజే'. కొత్త కథ, కథనాలకి తగ్గట్టుగా నటులు, సాంకేతిక విలువలు సమకూర్చుకున్నాము. టైటిల్, ఫస్ట్ లుక్ కి మించిన స్పందన ఇప్పుడు టీజర్ కి రావడం చాలా ధైర్యన్నిస్తుంది. మా హీరో అశ్విన్ బాబు, దర్శకుడు అప్సర్ కూడా ఈ చిత్ర విజయంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారు. అర్బాజ్ ఖాన్, సాయి ధీనా, హైపర్ ఆది, మురళీ శర్మ, బ్రహ్మాజీ, తులసి వంటి నటులు, మేటి సాంకేతిక నిపుణుల సహకారంతో ఎక్కడా తగ్గకుండా వినూత్నంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్ర నిర్మాణాంతర కర్యక్రమాలు వేగంగా పూర్తి చేసుకుని జులైలో ప్రపంచవ్యప్తంగా విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాం. శివస్మరణతో మొదలైన మా చిత్రానికి ఆయన ఆశీస్సులతో అద్భుత స్పందన లభించడం చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.